**మంచిమాట**

దేవాలయాలలో విగ్రహాలలోకాక నిరుపేదలలో బలహీనులలో ఆపన్నులలో భగవంతుడిని దర్శించేవారంటేనే దేవుడికి ఇష్టం. సాటిమనిషికి సాయం చేయనివాడు భగవంతుడిని బంగారుపూలతో పూజించినా వ్యర్థమే.



# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 169 | గురువారం, 05, ఫిబ్రవరి 2026 , | పేజీలు - 06 | వెల : 3/-


## జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఆన్సర్ కీ విడుదల

**న్యూఢిల్లీ4:** జేఈఈ మెయిన్స్-2026 సెషన్-1 పరీక్షకు సంబంధించిన ఆన్సర్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బుధ్వారం విడుదల చేసింది. డైరెక్ట్‌గా జేఈఈ మెయిన్స్ ఆన్సర్ కీ ద్వారా ఈ విండో నేటి నుంచి అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వివరించింది. ఫిబ్రవరి 6వ తేదీన ఈ విండో క్లోజ్ అవుతుందని అభ్యర్థులకు స్పష్టం చేసింది. అనంతరం ఈ విండో 2 నుంచి 3 రోజులు తెరిచి ఉంటుందని వివరించింది. ఈ సమయంలో అభ్యర్థులు తాత్కాలిక సమాధాన కీని సవాల్ చేసుకోవచ్చని.. అందుకు ప్రతి ప్రశ్నకు రూ.200 చెల్లించాలని అది కూడా ఆన్‌లైన్‌లోనే చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సబ్జెక్ట్ నిపుణులు అన్ని ప్రశ్నలను పరిశీలించి.. తుది సమాధానానికి సంబంధించిన కీని ప్రకటిస్తారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పేర్కొంది.



## వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

- ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి బండి సంజయ్
- పోలీసులు నిష్పక్షపాతంగా ఉండాలని హితవు

**వేములవాడ,ఫిబ్రవరి 4 :** వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. నిధులిచ్చేది మోదీ... తెచ్చేది నేను. మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి?కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

- సన్నబియ్యం తీసుకున్న వారంతా ఓటేయాలి
- మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా
- రైతులకు గిట్టుబాటు ధరతో పాటు
- రూ.500 బోనస్ ఇస్తున్నాం
- తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్
- తెలంగాణ తల్లి మన సోనియమ్మ
- మిర్యాలగూడ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 4 :** రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ మిగతా2లో...




## స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

**కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కెటిఆర్ ఆగ్రహం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 4 :** ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు మిగతా2లో...

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఫిబ్రవరి 4 :** తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీ కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. మిగతా2లో...

## క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి
- అవగాహన కోసం షార్ట్ ఫిలిమ్స్ తీస్తా
- క్యాన్సర్ దినోత్సవంలో చిరంజీవి



**హైదరాబాద్,ఫిబ్రవరి 4 :** క్యాన్సర్‌పై అందరి లోనూ అవగాహన రావాలని అగ్రనటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. శరీరంలో వచ్చే మార్పులు గమనించాల ని.. నిర్లక్ష్యం చేయకూడదని చిరంజీవి అన్నారు. క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిరంజీవి మిగతా2లో...

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో..

**తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని**

**టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 4 :** పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు' అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి

మిగతా2లో...



## ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం


2లో

- ఎస్సీ, ఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు
- నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సిఎం రేవంత్
- మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్

## మణిపూర్ సిఎంగా యుమునాం ఖేమ్‌చంద్ ప్రమాణం

**ఇంఫాల్,ఫిబ్రవరి 4 :** మణిపూర్ ముఖ్యమంత్రిగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు రాజధాని ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రిగా ఖేమ్‌చంద్ సింగ్ చేత.. ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ప్రమాణ మిగతా2లో...


2లో

## లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

- నేటికి వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా


2లో

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బ్జడెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్ధిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్‌కు పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదని సీఎం విమర్శించారు.

# మణిపూర్ సిఎంగా యమునాం ఖేమ్‌చంద్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

స్వీకారం చేయించారు. బీజేపీ ఎమ్మెల్యే నెమ్చా కిప్‌జెన్, నాగా పీపుల్స్ ఫ్రంట్ ఎమ్మెల్యే ఎల్.డిఖో డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేశారు. గతేడాది మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనను ఇవాళ(ఫిబ్రవరి 04న) ఎత్తివేస్తూ రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేశారు. ఆ వెంటనే ముఖ్యమంత్రిగా యుమునాం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఖేమ్‌చంద్ సింగ్‌ను ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఎన్నుకున్నారు. 2023లో మే మాసంలో జాతుల మధ్య ఘర్షణల కారణంగా మణిపూర్ రాష్ట్రం అట్టుడికింది. దాంతో 250 మందికి పైగా ప్రజలు మరణించారు. వేలాది మంది రాష్ట్రం విడిచి దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిపోయారు. ఆ తర్వాత అంటే.. ఈ ఘర్షణలు చోటుచేసుకున్న దాదాపు తొమ్మిది నెలల అనంతరం బీరెన్ సింగ్.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దాంతో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంకోవైపు ప్రస్తుత సీఎం ఖేమ్‌చంద్ సింగ్.. 2017 నుంచి 2022 వరకు మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా వ్యవహరించారు. బీరెన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలోని మైతేయిలు, కుకీలు, నాగాలతో ఖేమ్‌చంద్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. దీంతో ఆయనను ముఖ్యమంత్రిగా ఎంపిక చేయాలని బీజేపీ అగ్రనాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీని హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు. సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4 :** విపక్ష సభ్యుల ఆందోళనల మధ్య లోక్‌సభ గురువారం నాటికి వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. లోక్‌సభలో ప్రసంగించాల్సి ఉంది. అయితే మోదీ ప్రసంగానికి ముందే సభను స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో సభ బుధవారం నాడు మూడుసార్లు వాయిదా పడింది. తొలుత సభ ప్రారంభం కాగానే భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ జరపాలంటూ విపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళ పరిస్థితుల మధ్య మధ్యాహ్నం 12 గంటల వరకూ లోక్‌సభ వాయిదా పడింది. దీంతో విపక్ష సభ్యులు పార్లమెంటు మెట్ల వద్ద ప్లకార్డులతో నిరసనకు దిగారు. మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే మళ్లీ గందరగోళం తలెత్తింది. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు సభలో సమాధానం ఇస్తానని కేంద్ర మంత్రి పీయూష్ గెయల్ చెప్పడంతో సభ రెండోసారి వాయిదా పడింది. తిరిగి 2 గంటలకు సభ ప్రారంభం కాగానే పీయూష్ గోయల్ మాట్లాడుతుండగా.. 8 మంది ఎంపీలను సమావేశాల నుంచి బహిష్కరించడంపై స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీంతో సాయంత్రం 5 గంటలకు సభ వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. తిరిగి సభ ప్రారంభమై మోదీ ప్రసంగించాల్సి ఉండగా దీనికి ముందే స్పీకర్ సభను గురువారానికి వాయిదా వేశారు.

# పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో..

(మొదటి పేజీ తరువాయి)

మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 4 :** తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపిం చారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపు నిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చా రంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యా యని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం‘ అని నితిన్ నబీబ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేద ని.. ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే కాదు.. బీఆర్ఎస్ పాలనలో సైతం పాలమూరుకు అన్యాయం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని.. చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కరి మీద చర్య తీసుకున్నారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు.కేసీఆర్, రాహుల్ గాంధీ మధ్య ఒప్పందం కుదిరిందని కేంద్రమంత్రి ఆరోపించారు.


# వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్ పాల్గొన్నారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమిషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్దతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా అని అన్నారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

# బిజెపి అభ్యర్థులకు బూస్ట్

## • ప్రచారం చేయనున్న పవన్ కళ్యాణ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 4 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 7,8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు రామచందర్‌రావు.. పవన్ కల్యాణ్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ ఎన్నికలు సహా పలు కీలక అంశాలపై ముగ్గురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ తరఫున ప్రచారంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి, రామచందర్ రావు.. పవన్‌ను కోరారు. ఇందుకు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రామచందర్ రావు స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ‘కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పవన్ కల్యాణ్ గారిని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలతో సహా ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా, అర్థవంతమైన చర్చలు జరిపాము. పవన్ కల్యాణ్ గారు భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి అంగీకరించారు’ అని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత 13న ఫలితాలను వెల్లడించనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 ప్రకారం ఈ ఎన్నికల పక్రియ కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ, జనసేన స్నేహపూర్వక పోటీ అంటూ ఈ మేరకు జనసేన పార్టీ ట్వీట్ చేసింది.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

**ఖమ్మం,ఫిబ్రవరి 4 :** తెలంగాణ లో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇప్పటికే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేయగా, రెండో జాబితా పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. త్వరలో రెండో విడత లబ్దిదారుల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ఈ విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు.

ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. మొత్తం 4 విడతల్లో లబ్దిదారుల ఖాతాల్లో ఆ మొత్తం నిధులు జమ చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పేదలు ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టారు. మరికొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు సైతం పూర్తయ్యాయి.

# స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

(మొదటి పేజీ తరువాయి)

లేవని అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితం అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టేయడంపై కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి దుమ్మెత్తిపోస్తున్న తరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమే. పంచాయతీ ఎన్నికల్లో తగిలిన ఘోరమైన ఎదురుదెబ్బతో కోలుకోని కాంగ్రెస్ పార్టీ బైఎలక్షన్స్ అంటే భయపడుతోందని అర్థమైపోయింది. మున్సిపల్ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి వైఫల్యాలు, మోసాలపై పట్టణ ప్రజల్లో పెద్దఎత్తున వెల్లువెత్తుతున్న ఆగ్రహాన్ని చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని తేలిపోయింది. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి మౌనం వహిస్తున్న రాహుల్ గాంధీకి ఇకనుంచి రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే నైతిక హక్కు లేదు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా ఒక్కరిపై కూడా చర్య తీసుకోకుండా సీఎం నడిపిస్తున్న ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలని చిరంజీవి అన్నారు. భవిష్యత్తులో క్యాన్సర్‌పై అవగాహన కోసం తాను షార్ట్‌ఫిల్మ్‌లు తీయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు చిరంజీవి చెప్పారు. అది తన బాధ్యత అని అన్నారు. అందరూ జాగ్రత్తగా ఉంటూ ఈ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడు. దాన్ని నివారించగలిగాం. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మన అలవాట్లు, వాతావరణం, వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి.

## బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్గా జల్కెపాండురంగ్ ఏకగ్రీవ ఎన్నిక





**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 04 (డిడి9వార్త న్యూస్):**-ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకాంగ్రెస్ పార్టీ కన్వీనర్గా జల్కె పాండురంగ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు.మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్లో బుధవారం రోజు ఉదయం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించి ఆమోదించారు. అనంతరం జల్కె పాండురంగ్ను అందరు కార్యకర్తలు ముక్త కంఠంతో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. పలువురు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాండురంగ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, కార్యకర్తలు ఐకమత్యంగా ఉండునట్లు అందరితో కల్సి కృషి చేస్తాననిఅన్నారు.నాపైన పార్టీ ఉంచిన బాధ్యతను నిలబెట్టు కుంటానని,ఏకగ్రీవంగాఎన్నుకున్నందుకు ధన్యవాద ముల ును తెలి పారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మిత్రులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణం వి ద్యాలయానికి ఉత్తమ పురస్కారం




**ఆదిలాబాద్ జిల్లా బోథ్ ( డిడి 9 వార్త న్యూస్) :**సూచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సి. వి. రమన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు శ్రీకాంత్ మరియు శివాజీ రాజు చేతుల మీదుగా బోథ్ మండల కేంద్రనికి చెందిన నాగభూషణం మెమోరియల్ స్కూల్ కు పురస్కారం మా విద్య సంస్థ కు రావటం చాలా సంతోషం అని మా సంస్థ విద్యా రంగంలో అందిస్తున్న ఉత్తమ సేవలకు గుర్తింపుగా చైత్రాలయ పురస్కరా బెస్ట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ అవార్డు " అందజేయడం జరిగిందని ఈ గౌరవ పురస్కారం మా సంస్థ విద్యా రంగంలో అందిస్తున్న ఉత్తమ సేవలకు గుర్తింపుగా లభించిందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్య విధానం లో క్రీడా విభాగం లో కూడా విద్య భోదనలు అందిస్తున్నామని యాజమాన్యం తెలియజేశారు.

## చిన్నారుల సౌకర్యానికి లయన్స్ క్లబ్ సేవ: బరంగేడ్గి అంగన్వాడీలకు ఫ్యాన్ల విరాళం



**బీర్కూర్,ఫిబ్రవరి 04(డిడి9 వార్త):** బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలోని అంగన్వాడీ రెండు కేంద్రాలకు రూ.2,500 విలువ చేసే రెండు ఫ్యాన్లను లయన్స్ సభ్యుడు కార్తీక్ పటేల్ అందజేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు మెరుగైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ విరాళాలు అందించినట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్,
లయన్స్ సభ్యులు కార్తీక్ పటేల్, మేకల కార్తీక్, అబ్దుల్ నయీం పాల్గొన్నారు.అలాగే అంగన్వాడీ టీచర్ అమృత, ఆయమ్మ గిర్మవ్వ, లాలయ్య, సాయిలు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

## ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి పదోన్నతి అభినందించిన జిల్లా ఎస్పీ





**కామారెడ్డి, ఫిబ్రవరి 04(డిడి9 వార్త) :** జిల్లా పోలీసు శాఖలో ఏఆర్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్. శ్రీధర్, ఏ. శ్రీనివాస్ రెడ్డిలు ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగింది. ఎస్పీ స్వయంగా పదోన్నతి పొందిన సిబ్బందికి పదోన్నతి పట్టీలను అలంకరించారు. అనంతరం మాట్లా డుతూ, పోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించే సిబ్బందికి తగిన గుర్తింపు, గౌరవం తప్పకుండా లభిస్తుందని తెలిపారు.పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని ఎస్పీ పేర్కొన్నారు.పదోన్నతి పొందిన సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.ప్రజల రక్షణే లక్ష్యంగా అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆయన సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలను రాజ్యాధికారానికి దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- జనగణనలోనే కులగణన చేయాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**ఆదిలాబాద్ జిల్లా బోథ్ ( డిడి9 వార్త న్యూస్) :**కేంద్ర ప్రభుత్వం బీసీ ప్రధానమంత్రి అని చెబుతూ బీసీలను రాజ్యాధికారానికి దూరం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి విమర్శించారు బోథ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 30 2025న కేంద్ర కేబినెట్ జనగణన లోనే కులగణన నిర్వహిస్తామని చెప్పి జనవరి 22న కేవలం జనగణన కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణన జరిపి దేశానికే రోల్ మోడల్ గా నిల్చమని, కులాల వారిగా వాటాలు తేల్చి రాజకీయ రిజర్వేషన్లు కూడా కల్పించామని పేర్కొన్నారు జనగణలో కేవలం ఎస్సీ ఎస్టీల జనగణ మాత్రమే చేస్తున్నారని అన్ని కులాలు, ఉప కులాల వారిగా నిర్ధారించి బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ ఫలాలు, ప్రత్యేక రాయితిలు కల్పించే అవకాశం ఉంటుందని మేమెంతో మాకంతా నినాదాన్ని తుంగలో తొక్కి దొడ్డి దారిలో రాజ్యాధికారానికి దూరం చేస్తుందని విమర్శించారు రాష్ట్రంలోని బీసీ సంఘాలు బిజెపి ఎంపీలపై ఒత్తిడి పెంచి పార్లమెంట్లో చర్చ జరిపించే విధంగా ఒత్తిడిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అందూర్ గ్రామ సర్పంచ్ పెందూర్ పృథ్వీరాజ్, నక్కలవాడ గ్రామ సర్పంచ్ అడప నవీన్ కుమార్, దన్నూర్ సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి, కుచలాపూర్ ఉపసర్పంచ్ సుద్దుల అరుణ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, పన్నాల చమేందర్ రెడ్డి, కోలా ప్రశాంత్, తరుణ్, యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ఉమేష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా పోలీసులకు ప్రత్యేక విశ్రాంతి గది ప్రారంభం

- జిల్లా లో మహిళల భద్రతకు, రక్షణకు మొదటి ప్రాధాన్యత
- రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలని సూచన
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్







**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( డిడి9వార్త న్యూస్) :**జిల్లాలో మహిళల భద్రత, రక్షణ చర్యలు పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీసు యంత్రాంగం మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు మహిళా పోలీసు సిబ్బంది నిత్యవసర పనుల నిమిత్తం ప్రత్యేకంగా నూతన గదిని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా, వేద మంత్రోచరణల నడుమ ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుల్ చే రిబ్బన్ కట్ చేపించి నూతన గదిని ప్రారంభించారు అదేవిధంగా సిబ్బంది విశ్రాంతికి పురుషులకై ప్రత్యేకంగా మరొక విశ్రాంతి గదిని సైతం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్, ఇచ్చోడ సిఐ బండారి రాజు కలిసి ప్రారంభించారు. మహిళల రక్షణకై షీ టీం 24 గంటలు అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలను చేపడుతున్నట్టు తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకై షీ టీం ఆధ్వర్యంలో పోలీసు అక్క ప్రారంభించి చిన్నారులకు మరింత దగ్గర అయిందని, మహిళల పట్ల జరుగు నేరాలపై పాఠశాలలు కళాశాలలు గ్రామ గ్రామాల మహిళలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ను పరిశీలించి రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేయాలని, ఎలాంటి పెండెన్సీ లేకుండా బాధితుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ సిబ్బందిని కేటాయించి సమస్యల పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసులు దర్యాప్తును పూర్తి చేసి కోర్టులలో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఇచ్చోడా సీఐ బండారి రాజు, ఎస్ఐ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అంటే మోదీ అంత సులువు అనుకుంటే అమెరికా పప్పులో కాలువేసినట్లే




**బజార్ హత్నూర్, ఫిబ్రవరి,04(డిడి9వార్త న్యూస్):-**అమెరికాకు భారత్ లొంగిపోయిందా? మన దేశం మీద గిట్టని వారు ఇలా మాట్లాడితే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. చేసే విమర్శలు అర్ధవంతంగా ఉండాలి. లోపాలను ఎత్తి చూపాలి. లేకపోతే కుళ్లుతో ఆరోపణలు చేశారనే భావించాల్సి వస్తుంది.డొనాల్డ్ ట్రంప్ అమెరికాకు అధ్యక్షుడిని కాబట్టి ప్రపంచానికే చక్రవర్తిని అనే అహంకారంతో శత్రువులు,మిత్రులు అనే తేడా కూడా లేకుండా అన్ని దేశాలనూ బెదిరిస్తూ లొంగదీసుకునే ప్రయత్నాలు చేశారు. ఇతర దేశాలఅధినేతలను కఠిన పదజాలంతో కించపరిచారు. నోబెల్ ప్రైజ్ కోసం తాను అర్హుడినంటూ సిఫార్స్ చేయాల్సిందిగా ఒత్తిడి చేసే స్థాయికీ దిగజారాడు. చివరికి దక్షిణ కొరియా, బ్రిటన్ లాంటి సన్నిహిత దేశాలు కూడా ఆయన డిమాండ్లకు తలొగ్గి అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సి వచ్చింది భారత్ విషయంలోనూ ఇదే తీరుతో ప్రవర్తించాడు ట్రంప్.కానీ, ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడా రాజీ పడలేదు. ట్రంప్ ఎత్తుగడలు, బెదిరింపులకు తలొగ్గకుండా, మాటలకు బదులివ్వ కుండా సంయమనం పాటిస్తూ వ్యూహాత్మకంగావ్యవహరించారు. మోదీఎందుకుమౌనంగా ఉన్నారనే విమర్శలు వచ్చినా పట్టించుకోలేదు.దాంతో ట్రంప్ ఇగో దెబ్బతిన్నది. అప్పటికే విధించిన 50శాతం సుంకాలకు తోడు మరో 500 శాతంవేస్తాననిబెదిరించాడు.భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానని రెచ్చగొట్టాడు.ట్రంప్ నాలుగు సార్లు స్వయంగా ఫోన్ కాల్స్ చేసినా మోధీ పట్టించుకోలేదు.అమెరికా డిమాండ్లకు తలొగ్గలేదు. దేశ ప్రజల ప్రయోజనాలనే ముఖ్యమని ప్రకటిస్తూ వచ్చారు.అదే సమయంలో భారత్ తెలివిగా అమెరికాను పట్టించుకోకుండా బ్రిటన్, న్యూజిలాండ్, ఒమన్లతో లాభదాయక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యంగాయూరోపియన్ యూనియన్తో అతికీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్నిఖరారు చేసుకుంది.ఈ ఒప్పందం ట్రంప్ ను చాలా భయపెట్టేసింది. తన అహంకారాన్ని పక్కన పెట్టక తప్పదని గ్రహించాల్సి వచ్చింది. హఠాత్తుగా దిగొచ్చి భారత్ తో ఒప్పందానికి అంగీకారం తెలపడంతో పాటుగా
సుంకాలను అనూహ్యంగా 18% శాతానికి తగ్గించారు.ఏదో తన మాట నెగ్గించుకోవాలి కాబట్టి భారత్ తమ డిమాండ్లకు అంగీకరించిందని, రష్యా నుంచి ఆయిల్ కొనడం ఆపేస్తోందని ట్రంప్ చెప్పుకొచ్చాడు. అయితే ఈ విషయాన్ని ప్రధాని మోదీ ఎక్కడా ధృవీకరించలేదు. అత్యంత వ్యూహాత్మ కంగావ్యవహరించారు.ఒప్పందాలు అన్న తర్వాత మంచీ, చెడూ.. లాభాలు,నష్టాలు కూడా సమానంగా ఉంటాయి. మనకు ఏది లాభదాయకమో అదే చేయాలి. మొత్తం మీద ఈ ఒప్పందం ఏరకంగా చూసినా మన దేశానికి ప్రయో జనకరంగానే ఉంది. కొన్నిఅంశాల మీద జాగ్రత్తగా ఉంటే చాలు..

# మున్సిపల్ ఎన్నికల్లో నిబంధనల ఉల్లంఘనకు చోటు లేదు

– అభ్యర్థులకు అదనపు కలెక్టర్లు స్పష్టీకరణ







**కామారెడ్డి, ఫిబ్రవరి 04(డిడి9 వార్త):** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం కళాభారతి భవన్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుమోహన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ఎన్నికల నిబంధనలపై అభ్యర్థులకు విస్తృతంగా సూచనలు చేశారు.ఈ సందర్భంగా అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచి ఫలితాలు ప్రకటించే తేదీ వరకు చేసిన ఎన్నికల ఖర్చులన్నింటినీ ప్రతిరోజూ ఖచ్చితంగా లెక్కలలో నమోదు చేయాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారి అందజేసిన ఖర్చుల రిజిస్టర్లో బిల్లులు, వోచర్లు, రసీదులతో సహా వివరాలు నమోదు చేసి, నిర్ణీత తేదీల్లో వ్యయ పరిశీలకుడు లేదా అధీకృత అధికారికి తనిఖీ కోసం సమర్పించాలని సూచించారు.ఎన్నికల ప్రచారం కోసం వాహనాల వినియోగం, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఊరేగింపులు నిర్వహించేందుకు ముందస్తుగా రిటర్నింగ్ అధికారి లేదా సహాయ రిటర్నింగ్ అధికారి నుంచి వ్రాతపూర్వక అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా వాహనాలు లేదా లౌడ్ స్పీకర్లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్, పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లను నిర్ణీత ఫార్మాట్లలో నియమించుకుని, రిటర్నింగ్ అధికారి ఆమోదం పొందిన తరువాత మాత్రమే విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు జారీ చేసే సూచనలు, ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ను తూచా తప్పకుండా అమలు చేయాలని, ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులు, లంచాలు ఇవ్వడం లేదా ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయరాదని అధికారులు స్పష్టం చేశారు. ఫలితాలు ప్రకటించిన అనంతరం చట్టబద్ధమైన గడువులోపు ఎన్నికల వ్యయ ఖాతాల తుది లెక్కలను సమర్పించాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలపై ఏవైనా సందేహాలుంటే రిటర్నింగ్ అధికారి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో కామారెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్, అకౌంట్స్ విభాగం సిబ్బంది, తహసీల్దార్ కామారెడ్డితో పాటు పోటీ చేస్తున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.


# బలన్‌పూర్ గ్రామంలో రైతులకుఎరువుల వినియోగంపై అవగాహన సదస్సు




బజార్ హత్నూర్, ఫిబ్రవరి,04(డిడి9వార్త న్యూస్ ):-ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలశీలోని బలన్‌పూర్ గ్రామం లో రైతులకు ఎరువుల సరైన వినియోగంపై బుధవారం రోజు అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ రైతులు హాజరై ఆసక్తిగా అవలోకనం చేసుకొన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రోగ్రామ్ కోఆర్డినే టర్ బోట్లసతీష్ మాట్లాడుతూ, పంటలకు అవసరమైన మోతా దులోనే ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. అధికంగా ఎరువులు వాడటం వల్లభూమి సారత తగ్గడ మేకాకుండా పంటదిగుబడులు కూడా ఆశించిన స్థాయిలో రావని వివరించారు. ముఖ్యంగా యూరియా త్వరగా కరిగేఎరువుగా పని చేస్తుందని, ఫాస్పరస్ గట్టి పదార్థం కావడంతో దాని వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులు వినియోగిస్తే ఖర్చులు తగ్గడంతో పాటు మంచి దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. మట్టి పరీక్షల ఆధారంగా పంటలకు అవసరమైన ఎరువులు మాత్రమే వాడాలని, వ్యవసాయ అధికారుల సలహాలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సామాజిక అంశాలపై కూడా ఆయన మాట్లాడారు. చిన్న పిల్లలను పనులకు తీసుకువెళ్లకుండా, వారికి చదువుకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విద్య ద్వారానే భవిష్యత్ తరాలు అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డాక్యుమెంట్ ఆఫీసర్ నిఖిత, పీ మేనేజర్ వం శీ, ఫ్రెండ్స్ పిల్ ఫెసిలిటేటర్ రాథోడ్ స్వీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ నియోజకవర్గంలో అభివృద్ధి, శుభకార్యాల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి







బాన్సువాడ, ఫిబ్రవరి 04(డిడి9 వార్త):బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శుభకార్యాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి ఆయనతో పాటు పాల్గొన్నారు. నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో ఉన్న జమే మజీద్‌ను పోచారం శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. అనంతరం మైనారిటీ సోదరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం బాన్సువాడ గ్రామీణ మండలం రాంపూర్ తండాలో కీ.శే. అంబర్ సింగ్ కుమారుడు మహేష్ నాయక్ వివాహ విందుకు హాజరైన పోచారం, నూతన వరుడు మహేష్ నాయక్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బాన్సువాడ పట్టణానికి చెందిన అఖిల్ శర్మ కుమార్తె తనిష్క తొలి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన నా యకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గరీబోడి బతుకు.. గాలిలో దీపం

- అయోమయంలో గరీబ్ నవాజ్ కాలనీవాసులు
- పదిహేనేళ్లుగా అందని కనీస సౌకర్యాలు
- పునరావాసం చూపించి చేతులు దులుపుకున్న పాలకులు
- పిచ్చిమొక్కలు, విషపురుగుల మధ్యే నివాసం







బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :గల్లీ చిన్నది.. గరీబోళ్ల కథ పెద్దది అన్న ప్రజాకవి గోరేటి వెంకన్న పాట ఆ కాలనీకి అక్షరాలా సరిపోతుంది. పేరుకు అది పునరావాస కాలనీ.. కానీ అక్కడ నివసించే వారి బతుకులు మాత్రం అగమ్యగోచరం. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనత వెరసి.. బోధన్ పట్టణ శివారులోని గరీబ్ నవాజ్ కాలనీ కష్టాల కడలిగా మారింది. మున్సిపల్ ఒకటో వార్డు పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. పదిహేనేళ్ల క్రితం పట్టణంలోని అనిల్ టాకీస్ ప్రాంతంలో గుడారాలు వేసుకుని బతుకుతున్న 35 పేద కుటుంబాలకు మెరుగైన జీవితం కల్పిస్తామని నమ్మబలికిన సర్కారు, పాండుఫారం శివారులో స్థలాలిచ్చి చేతులు దులుపుకుంది. అప్పట్లో ప్లాస్టిక్ కవర్లు, రేకులతో నిర్మించుకున్న గుడిసెలే నేటికీ వారి నివాసాలు. అభివృద్ధి మాట దేవుడెరుగు.. కనీసం నడవడానికి రోడ్డు, మురుగు నీరు వెళ్లేందుకు కాలువ కూడా లేకపోవడం పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం. కాలనీ చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు అల్లుకుపోయాయి. ఏ క్షణాన ఏ విషపురుగు కాటు వేస్తుందోనని స్థానికులు వణికిపోతున్నారు. వర్షాకాలం వస్తే ఆ ప్రాంతం నరకాన్ని తలపిస్తోంది. బురదమయమైన బాటల్లో చిన్నారులను, వృద్ధులను తీసుకువెళ్లడం గగనమవుతోంది. రేషన్ బియ్యం కావాలన్నా, పిల్లలు బడికి వెళ్లాలన్నా కిలోమీటర్ల మేర నడవాల్సిందే. అత్యవసర వైద్యం కావాలంటే మూడు కిలోమీటర్ల దూరంలోని బోధన్ ఆస్పత్రికి వెళ్లడం వీరికి కత్తిమీద సాములా మారింది. పట్టించుకోని అధికార యంత్రాంగం
మున్సిపల్ అధికారులు మొదలుకొని కలెక్టర్ కార్యాలయం వరకు కాలనీవాసులు ఎన్నోమార్లు వినతులు సమర్పించినా స్పందన కరువైంది. ఓట్ల సమయంలో హామీల వర్షం కురిపించే నేతలు, గెలిచిన తర్వాత తమ వైపు కన్నెత్తి చూడటం లేదని కాలనీవాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి తమ కాలనీకి కనీస సౌకర్యాలు కల్పించాలని వారు వేడుకుంటున్నారు. అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నాం మా గుడారాల చుట్టూ పాములు, తేళ్లు తిరుగుతున్నాయి. పిల్లలను బయటకు పంపాలంటే భయ మేస్తోంది. వర్ష కాలంలో పాము కాటుకు నా మనుమరాలు, మరిది చనిపోయారు. కనీసం రోడ్లు, కాలువలు నిర్మించమని ఎన్నిసార్లు అడిగినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తించి సాయం చేయండి. - సాయమ్మ, కాలనీవాసి

# ఆర్మూర్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగురవేస్తాం

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి
- బీజేపీ అభ్యర్థుల గెలుపు కోరుతూ ముమ్మర ప్రచారం




నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆర్మూర్ మున్సిపాలిటీని కైవసం చేసుకుని, పట్టణంపై కాషాయ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని బీజేపీ శ్రేణులకు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలపై ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తోందని విమర్శించారు. ఆర్మూర్ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని, మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలను గెలిపించి పట్టణ ప్రగతికి సహకరించాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికలు ఆర్మూర్ భవిష్యత్తుకు కీలకమని, కమలం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఎమ్మెల్యే వెంట స్థానిక బీజేపీ నాయకులు, వార్డు అభ్యర్థులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

కామారెడ్డి, ఫిబ్రవరి 04(డిడి9 వార్త): మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ మధు మోహన్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘనలు, అవకతవకలు లేదా సమస్యలు ఎదురైతే ప్రజలు ఎలక్షన్ కంట్రోల్ రూమ్ -- హెల్ప్ లైన్ నెంబర్: 99087 12421 కు కాల్ చేసి ఫిర్యాదులు నమోదు చేయవచ్చని ఆయన సూచించారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా జరిగేందుకు ఈ కంట్రోల్ రూమ్ కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

# బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ బీబీ పటేల్







బాన్సువాడ, ఫిబ్రవరి 04(డిడి9 వార్త):బాన్సువాడ పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎంపీ బీబీ పటేల్ బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15వ వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి గుడుగుట్ల సారిక అనిల్ కుమార్‌కు మద్దతుగా పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పటేల్ మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న బీజేపీ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, కమలం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. బాన్సువాడ పట్టణ అభివృద్ధికి బీజేపీ పాలన అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. మున్సిపల్ ఎన్నికల భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం, రోడ్ షో తరహాలో కార్యక్రమం కొనసాగింది.

# మానకాపూర్ గ్రామస్తులతోరెవిన్యూ, ల్యాండ్ సర్వే అధికారుల అవగా హనా సదస్సు




బజార్ హత్నూర్, ఫిబ్రవరి,04(డిడి9వార్త న్యూస్):-ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలంలోని మాన్కాపూర్ గ్రామ పంచాయతీలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, మాన్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల భూముల రీసర్వే నిర్వహణకు సంబంధించి, సర్పంచ్ చవాన్‌అనిల్ అధ్యక్షులుగా ఉప సర్పంచ్ అర్.నితీన్ గ్రామ ప్రజలు సంబంధిత అధికారులతో కలిసి బుధవారం రోజు గ్రామ సభను నిర్వ హించారు. ఈ గ్రామసభలో భూముల రీసర్వే ప్రక్రియపై ప్రజలకుఅవగాహన కల్పించడంతో పాటు, గ్రామస్తులఅభిప్రాయాలు, సందేహాలు అడిగారు. ప్రజలు వారి సమస్యలను అధికారులకు చెప్పుకున్నారు. అధికారులు సర్వే ప్రక్రియను పారదర్శకంగా న్యాయంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమానికిఆదిలాబాద్ ఏ.డి సర్వే ఽ ల్యాండ్ రికార్డ్స్ ఎల్.ప్రభాకర్,బజార్హత్నూర్ తహసీల్దార్ కె.శ్యాంసుందర్,ఆర్ఐఆర్.నూర్ సింగ్, సర్వేయర్ బాపురావు,జిపిఓకె.రవిందర్,లైసెన్స్ సర్వేయర్లు,గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

# డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వరి సాగుపై అవగాహన

- ఆధునిక పద్ధతులతో రైతుకు ఖర్చు తగ్గింపు లాభం పెంపు



కోటగిరి, ఫిబ్రవరి 04(డిడి9 వార్త): బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి పంటలో నూతన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధికారులు సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ డ్రం సీడర్ ద్వారా నేరుగా వరి విత్తడం, అలాగే ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయ్యింగ్ పద్ధతిలో నీటి యాజమాన్యం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ ఆధునిక పద్ధతుల ద్వారా పెట్టుబడి భారం తగ్గడంతో పాటు, కూలీల ఖర్చు సుమారుగా రూ.8,000 వరకు ఆదా అవుతుందని తెలిపారు. అలాగే సాగు సమయంలో సమయం ఆదా కావడంతో పాటు, ఆరబెట్టి పద్ధతితో నీటి వినియోగం నియంత్రణలో ఉండి నీటి వృథా తగ్గుతుందని పేర్కొన్నారు. వరిపొలాల్లో విషవాయువుల ఉద్గారం తగ్గి వాతావరణ పరిరక్షణకు దోహదం కలుగుతుందని, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకుంటే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. మెట్ట మరియు దుక్కి భూముల్లో ఈ పద్ధతులు అనుసరిస్తే చీడపీడల నివారణ సులభతరం అవుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సతీష్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు వీరాస్వామి (డిప్యూటీ మేనేజర్), అరుణ్ (ఏరియా మేనేజర్), కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు ప్రశాంత్, లక్ష్మణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పంథా అభ్యర్థి ఇర్షాద్‌ను గెలిపించండి




**బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజా పంథా) పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎండి.ఇర్షాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. బుధవారం వార్డు పరిధిలో పార్టీ శ్రేణులు, అభ్యర్థితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్, సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. నిరంతరం పేద ప్రజల పక్షాన నిలిచే వారికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వార్డులో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల రక్షణ కోసం ప్రజా పంథా పార్టీ నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా, ప్రజా సేవకే అంకితమయ్యే నాయకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందన్నారు. అభ్యర్థి ఎండి. ఇర్షాద్ మాట్లాడుతూ.. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని, తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమ్‌గల్ 5వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ముమ్మర ప్రచారం



**నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్నె గంగామణి గంగయ్య బుధ వారం తన వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ చేతి గుర్తుకే ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని, ఒక్కసారి ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని గంగామణి విజ్ఞప్తి చేశారు. వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో ప్రధానంగా మురికి కాలువల నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, మరియు వీధి దీపాల అమరిక వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మానాల మోహన్ రెడ్డి, ఈరవత్రి అనిల్ వంటి కీలక నాయకుల సహకారంతో 5వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శ్రేణులు కదలాలి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల భారీ మెజారిటీయే లక్ష్యంగా బోధన్, సాలూర మండలాల నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సాలూర మండల అధ్యక్షులు మందర్నా రవి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బోధన్‌లో ఎన్నికల ప్రచార ప్రణాళికపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త వార్డుల్లో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అభ్యర్థుల గెలుపు కోసం సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శంకర్, నాయకులు అల్లే రమేష్, శరత్, మాజీ డీసీసీ డైరెక్టర్ అశోక్, ఎం.ఎన్. గౌడ్, అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే మా బాధ్యత : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**బోధన్ పట్టణంలోని 1వ వార్డు ఆటో నగర్ పరిధిలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి పర్యటించారు. వార్డు ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటో నగర్ ప్రాంతంలో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరత, డ్రైనేజీ సమస్యలు ఇతర పౌర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వార్డుల వారీగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లలో పారదర్శక సేవలు అందించాలి

**: సీపీ సాయి చైతన్య**







**బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, పారదర్శకమైన సేవలతో ప్రజల నమ్మకాన్ని వృద్ధి చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన బోధన్ ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ ప్రధానంగా పలు అంశాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ముంచుకొస్తున్న ఎన్నికల దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచి వారిని బైండోవర్ చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి అవసరమైన కనీస వసతులపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు.అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న ప్రతి కేసుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒక నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో నాణ్యమైన దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, బాధితులకు తప్పనిసరిగా రశీదు అందజేయాలని ఆదేశించారు.సైబర్ క్రైమ్ – సామాజిక బాధ్యతసైబర్ నేరాల పట్ల విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమాలు నిర్వహించాలని సీపీ తెలిపారు. యువతను వేధిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ వంటి వ్యసనాలపై సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే పోలీసులు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని, ప్రతి ఆరు నెలలకోసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. విధుల సమయంలోనే కాకుండా, ప్రయాణాల్లోనూ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని క్రమశిక్షణను గుర్తు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ పి.శ్రీనివాస్, టౌన్ ఎస్‌హెచ్‌ఓ వెంకట్ నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు,

## బాన్సువాడ బిచ్కుంద మున్సిపల్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- అక్రమాలకు తావులేని స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం: జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర







**బాన్సువాడ/బిచ్కుంద, ఫిబ్రవరి 04(డిడి9 వార్త):**బాన్సువాడ, బిచ్కుంద మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుత, శాంతియుత మరియు పారదర్శక వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన బాన్సువాడ, బిచ్కుంద పోలీస్ స్టేషన్లను సందర్శించి క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఎస్ఐలు, సీఐలు, డీఎస్పీలతో జిల్లా ఎస్పీ సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని పేర్కొన్న ఆయన, ప్రతి ఓటరు ఎలాంటి భయం, ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం అంకితభావంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, ముఖ్యంగా సున్నితమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించాలని బాన్సువాడ డీఎస్పీకి సూచించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఆయన, ప్రజలతో సమన్వయం పెంచి వారిలో భద్రతా భావాన్ని మరింత బలపర్చాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని సాంకేతిక, భద్రతా వనరులను పూర్తి స్థాయిలో సమకూర్చుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల పారదర్శకతను దెబ్బతీసే ఎలాంటి ప్రయత్నాలను సహించేది లేదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బాన్సువాడ, బిచ్కుంద ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలు, నగదు పంపిణీ వంటి కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే హోదాతో సంబంధం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలిపారు.ప్రజలందరూ ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా ధైర్యంగా ఓటు వేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శాంతియుత, నిష్పక్షపాత మరియు పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో బందోబస్తు చర్యలు చేపడుతోందని, ఈ ప్రక్రియలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించి ఎన్నికల విజ యవంతానికి తోడ్పడాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.

## అక్రమనిల్వ కలప పై ప్రత్యేక నిఘా

- అధికారుల ఆదేశాలతో కలప పట్టివేత







**ఆదిలాబాద్ జిల్లా బోథ్ : ( డిడి9 వార్త న్యూస్) :**ఆదిలాబాద్ జిల్లా అటవీ అధికారి శ్రీ ప్రశాంత్ బజీరావ్ పాటిల్ ఆదేశాల మేరకు ఎఫ్‌డీఓ శ్రీ చిన్న బుసా రెడ్డి ఆధ్వర్యంలో అటవీ పరిధిలో అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అటవీ ప్రాంతానికి సమీపంలో అక్రమంగా అటవీ ఉత్పత్తులను సేకరించి ఇంట్లో నిల్వ ఉంచుకున్న ఘటనలను గుర్తించడం జరిగింది పరిశీలనలో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో భోజ్జ సురేష్ మరియు మాడవి బాపురావు అనే వ్యక్తులు అటవీ ఉత్పత్తులకు సంబంధించిన కలపను అక్రమంగా నిల్వ ఉంచుకున్నట్లు గుర్తించబడింది. వారి నుండి స్వాధీనం చేసుకున్న కలప విలువ సుమారు రూ. 22,268/ గా అంచనా వేయబడింది. ఈ ఘటనకు సంబంధించి అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది.

ఇదే విధంగా మరో కేసులో షేక్ మొయిన్ అనే వ్యక్తి అక్రమంగా అటవీ ఉత్పత్తులను రవాణా చేస్తున్నట్లు గుర్తించి, అతని వద్ద నుండి కలపను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కలప విలువ సుమారు రూ. 2,479/గా అంచనా వేయబడింది. ఈ ఘటనకు సంబంధించి కూడా అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేయబడింది.ఈ దాడులు మరియు తనిఖీల్లో అటవీ శాఖ సిబ్బంది శ్రీ అనిల్, శ్రీ గోవింద్, ఎఫ్ఎస్ఓ శ్రీమతి ముమ్తాజ్, శ్రీ నాగోరావు, ఇతర అటవీ సిబ్బంది పాల్గొన్నారు. అటవీ సంపదను సంరక్షించడానికి ఇలాంటి నిఘా చర్యలు

## పన్ను ఎగవేతదారులకు మేయర్ పీఠమా

**: ఎంపీ ధర్మపురి అరవింద్**




**నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**మున్సిపల్ పన్నులు ఎగవేసిన వారికి మేయర్ పీఠం ఎలా కట్టబెడతారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం నిజామాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ .. కాంగ్రెస్ తీరుపై నిప్పులు చెరిగారు. 17 ఏళ్లుగా బకాయిలు చెల్లించని వ్యక్తి, ఇప్పుడు అకస్మాత్తుగా ఆ నిధులు ఎక్కడి నుంచి తెచ్చి కట్టారో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్‌ది అంతా కమిషన్ల రాజకీయం అని ధ్వజమెత్తారు. హిందుత్వం మా డీఎన్‌ఏలోనే ఉంది.. ధర్మం కోసం పోరాటంలో వెనకడుగు వేయమని ఆయన స్పష్టం చేశారు.

జర్నలిస్టుగా మారిన ఎంపీ.. పసుపు మార్కెట్‌లో క్షేత్రస్థాయి పరిశీలననిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బుధవారం వినూత్న అవతారమెత్తారు. ఇందూర్ పసుపు మార్కెట్ సందర్శనలో భాగంగా ఆయన జర్నలిస్టుగా మారి జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిని ముఖాముఖి నిర్వహించారు. మార్కెట్‌కు వస్తున్న పసుపు నాణ్యతను పరిశీలించి, ధరల విషయంలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. పసుపు బోర్డు ద్వారా రైతులకు అందాల్సిన ప్రయోజనాలపై చైర్మన్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## అమ్దాపూర్ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**

బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్దాపూర్ గ్రామ శివారులో సాగుతున్న పేకాట స్థావరంపై బుధవారం సాయంత్రం సిసిఎస్ పోలీసులు మెరుపు దాడి చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ ఇంచార్జ్ శ్రీ మస్తాన్ ఆలి పర్యవేక్షణలో ఈ తనిఖీలు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ డి.సాయినాథ్, ఎస్ఐ విఠల్, సిబ్బందితో కలిసి అమ్దాపూర్ శివారులో ఆకస్మిక దాడులు చేపట్టారు. ఈ దాడిలో ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 5,250 నగదుతో పాటు 8 సెల్ ఫోన్లు, 4 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ రూరల్ ఎస్హెచ్ఓ కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# వామ్మో.. పట్టపగ్గాల్లేకుండా పెరుగుతున్న బంగారం ధరలు ఒకేసారి




బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుదల బాట పట్టాయి. దాదాపుగా అయిదు రోజుల పాటు మార్కెట్ ను షేక్ చేసిన అనంతరం పైపైకి ఎగబాకడం మొదలు పెట్టాయి. నేడు బంగారం, వెండి ధరల రేట్లు రెండు శాతానికి పైగా పెరిగాయి. ఈ రెండింటి ధరలు పెరగడం వరుసగా ఇది రెండో రోజు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో భారత్ పై విధించిన టారిఫ్ ను 18 శాతం మేర తగ్గించడమే దీనికి ప్రధాన కారణం. అటు డాలర్ బలపడటంతో బుధవారం బంగారం, వెండి ధరలు గణనీయమైన ర్యాలీని కొనసాగించాయి.పసిడి రెండు శాతానికి పైగా లాభపడింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,60,000 రూపాయలను అధిగమించింది. పెట్టుబడిదారుల్లో ఆశలను మొలకెత్తించింది. అంతర్జాతీయ మార్కెట్ కామెక్స్ లో స్పాట్ గోల్డ్ 2.2 శాతం వృద్ధితో ఔన్స్‌కు 5,044.74 డాలర్లకు చేరింది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్ 2.7 శాతం పెరిగి ఔన్స్‌కు 5,067 డాలర్లకు చేరుకున్నాయి. గత గురువారం పసిడి ధర ఔన్స్‌కు 5,594.82తో రికార్డు స్థాయిని తాకిన విషయం తెలిసిందే. స్పాట్ వెండి ధర కూడా 2.1 శాతం పెరిగి ఔన్స్‌కు 86.92 డాలర్లకు చేరింది.

పాతాళానికి పడిపోతున్న బంగారం ధరలు"పాతాళానికి పడిపోతున్న బంగారం ధరలు"ప్రధాన నగరాల్లో నేటి బంగారం ధరలు (గ్రాముకు)చెన్నై..24 క్యారెట్లు- రూ. 16,256, 22 క్యారెట్లు - రూ. 14,900, 18 క్యారెట్లు - రూ. 12,750

ముంబై..24 క్యారెట్లు - రూ. 16,053, 22 క్యారెట్లు- రూ. 14,715, 18 క్యారెట్లు - రూ. 12,040బెంగళూరు..24 క్యారెట్లు - రూ. 16,053, 22 క్యారెట్లు- రూ. 14,715, 18 క్యారెట్లు- రూ. 12,040

# గ్రీన్ ఎనర్జీ బూస్ట్.. రాగి విలువ డబుల్




ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక-రాజకీయ అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో విలువైన లోహాల ధరలు ఒక్కసారిగా దూసుకుపోతున్నాయి. బంగారం, వెండి సరసన ఇప్పుడు రాగి కూడా ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరగడం, సరఫరా కొరతలు తలెత్తడం వల్ల రాగి ధరలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. ముఖ్యంగా విద్యుతీకరణ, మౌలిక వసతుల అభివృద్ధి, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏఐ డేటా సెంటర్ల అవసరాలు ఈ లోహానికి గిరాకీని మరింత పెంచుతున్నాయి.రాగి వినియోగం పెరుగుతున్నప్పటికీ, ఉత్పత్తి మాత్రం ఆ స్థాయిలో పెరగకపోవడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా మారింది. గనుల కార్యకలాపాల్లో అంతరాయాలు, పర్యావరణ నిబంధనలు, కార్మిక సమస్యలు వంటి అంశాలు సరఫరాను పరిమితం చేస్తున్నాయి. దీనికి తోడు అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు, వాణిజ్య ఆంక్షలు కూడా మార్కెట్లలో అనిశ్చితిని పెంచుతున్నాయి.ప్రపంచంలో రాగి అత్యధికంగా లభించే దేశాల్లో చిలీ అగ్రస్థానంలో ఉంది. మొత్తం గ్లోబల్ ఉత్పత్తిలో దాదాపు నాలుగో వంతు చిలీ నుంచే వస్తోంది. చిలీ గనుల్లో ఉత్పత్తి తగ్గినప్పుడు లేదా సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు, అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు వెంటనే పెరుగుతుంటాయి. అందుకే చిలీ పరిస్థితులపై ప్రపంచ మార్కెట్లు నిశితంగా దృష్టి పెడతాయి.భారీగా జశీజూజూవతీ ఉత్పత్తి పెంచినా..ఆఫ్రికా ఖండంలో డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో రాగి ఉత్పత్తిలో వేగంగా ఎదుగుతోంది. ఇటీవలి సంవత్సరాల్లో ఈ దేశం భారీగా ఉత్పత్తి పెంచినా, రాజకీయ అస్థిరత మరియు మౌలిక వసతుల లోపాలు సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. ఇదే సమయంలో దక్షిణ అమెరికాలోని పెరూ కూడా ప్రధాన ఉత్పత్తిదారుగా ఉంది. అక్కడ గనుల చుట్టూ జరిగే ఆందోళనలు, సమ్మెలు సరఫరాను ప్రభావితం చేస్తున్నాయి.మరోవైపు చైనా ప్రపంచంలోనే అతిపెద్ద రాగి వినియోగదారుగా ఉంది. నిర్మాణ రంగం, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు పెద్ద ఎత్తున రాగిని వినియోగిస్తున్నాయి. అందుకే చైనాలో డిమాండ్ పెరిగిన ప్రతిసారి అంతర్జాతీయ ధరలు ఊపందుకుంటున్నాయి. ఇండోనేషియా, అమెరికా వంటి దేశాలు కూడా రాగి ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ప్రపంచ అవసరాలను పూర్తిగా తీర్చే స్థాయికి ఉత్పత్తి ఇంకా చేరలేదనే అభిప్రాయం ఉంది.మొత్తంగా చూస్తే, రాగి మార్కెట్‌లో డిమాండ్-సరఫరా మధ్య ఉన్న అసమతుల్యతే ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా మారింది. గ్రీన్ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు, డిజిటల్ మౌలిక వసతుల విస్తరణ కొనసాగుతున్న నేపథ్యంలో రాగి ప్రాధాన్యం మరింత పెరిగే అవకాశముంది. ఈ పరిస్థితుల్లో రాబోయే రోజుల్లో కూడా రాగి ధరలు స్థిరంగా తగ్గే అవకాశాలు తక్కువేనని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు

# అటుకులు తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు.. తెలిస్తే వదిలిపెట్టరు



అటుకులు రుచికరమైన ఆహారం మాత్రమే కాదు.. శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తినడం వల్ల బరువు తగ్గుతారు. బ్రేక్ ఫాస్ట్ గా, రాత్రుళ్లు డిన్నర్‌లో అటుకులతో తయారు చేసే పోహా ఎంతో రుచికరంగా ఉంటుంది. అటుకులు చాలా తేలికగా ఉంటాయి. వడ్లను ఉడికించి, ఎండబెట్టి ఆపై దంచుతారు. ఇది జీర్ణ సమస్యలు ఉన్నవారికి బెస్ట్ ఫుడ్ అని చెప్పొచ్చు.


1.ఐరన్:రక్తహీనత ఉన్నవారికి అటుకులు ఒక వరమనే చెప్పాలి. గర్భిణులు, పిల్లలకు ఇందులో ఉండే పోషకాలు ఎంతో బలాన్ని ఇస్తాయి. అటుకులపై కొంచెం నిమ్మరసం పిండుకుని తింటే, అందులో విటమిన్- సి వల్ల ఐరన్ మన శరీరానికి బాగా అందుతుంది.2. శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు:అటుకుల్లో సుమారు 76.9 శాతం ఆరోగ్యకరమై కార్బోహైడ్రేట్లు ఉంటాయి. అందుకే ఉదయాన్నే వీటిని తింటే రోజంతా యాక్టివ్‌గా ఉండటానికి అవసరమైన శక్తి లభిస్తుంది.3. బరువు తగ్గడానికి సహకరిస్తాయి:బరువు తగ్గాలనుకునే వారు అటుకులను నిరభ్యంతరంగా తినవచ్చు. వీటిలో కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. దీని వల్ల కడుపు నిండుగా అనిపించి, అనవసరమైన ఆకలిని తగ్గిస్తుంది.4. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ:అటుకుల్లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి, కాబట్టి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి కూరగాయలు, వేరుశనగలు, పప్పులతో కలిపి తీసుకోవడం మంచిది.5. గ్లూటేన్ లేని ఆహారం:గోధుమలు పడని వారు, గ్లూటెన్ అలర్జీ ఉన్నవారు అటుకులు తినవచ్చు. ఇది సహజంగానే గ్లూటెన్ రహితం కాబట్టి ఎలాంటి మంట, అలర్జీ సమస్యలు రావు.6. మెదడు పనితీరుకు మేలు:అటుకుల్లో ఉండే విటమిన్-బి మెదడు చురుగ్గా పనిచేయడానికి సహకరిస్తుంది. ఇది ఏకాగ్రతను పెంచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి దోహదపడుతుంది.7. తక్కువ కొలెస్ట్రాల్: అటు కుల్లో కొవ్వు పదార్థాలు దాదాపు సున్నా, వీటిని వేయించకుండా, తక్కువ నూనెతో పోపు పెట్టుకుని తింటే గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. బియ్యంతో తయారయ్యే ఈ అటుకులు అన్నం తిన్నంత తృప్తినిస్తాయి.8. ఎర్ర అటుకులు బెస్ట్:పల్చటి అటుకుల కంటే, దొడ్డు అటుకులు లేదా ఎర్ర అటుకులు వాడటం శ్రేయస్కరం. ఎర్ర అటుకుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి.

# టోన్డ్ మిల్క్ లేదా నార్మల్ మిల్క్.. బరువు తగ్గడానికి ఏది మంచిది



పాలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కాల్షియం, ప్రోటీన్, పొటాషియం, ఫాస్ఫరస్, విటమిన్లు వంటి ముఖ్యమైన పోషకాలతో పుష్కలంగా ఉంటాయి. ఎముకల బలానికి, రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి, అలాగే 13 రకాల కీలకమైన పోషకాలను అందించడంలో పాలు సహాయ పడుతాయి. కానీ మీ ఆరోగ్య స్థితిని బట్టి దాని ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.ఆరోగ్య నిపుణుల ప్రకారం, బరువు తగ్గాలనుకునే వారికి టోన్డ్ మిల్క్ మంచి ఎంపిక. టోన్డ్ పాలలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది (సుమారు 3%). ఫుల్ క్రీమ్ పాలలో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. కొవ్వు తక్కువగా ఉండటం వల్ల టోన్డ్ పాలలో కేలరీలు కూడా తక్కువ. అయితే, టోన్డ్ పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు మాత్రం దాదాపు ఫుల్ క్రీమ్ పాలతో సమానంగానే ఉంటాయి. కాబట్టి కండరాలు, ఎముకలు, శరీర జీవక్రియకు అవసరమైన పోషకాలు అందుతాయి.ఫుల్ క్రీమ్ పాలు ఎక్కువ సంతృప్త కొవ్వును కలిగి ఉంటాయి. అవి ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు నిల్వ అయ్యే అవకాశం ఉంటుంది. కానీ చాలా చురుకుగా పనిచేసే వాళ్లు లేదా త్వరగా ఆకలి వేసే వాళ్లు పరిమితంగా తీసుకోవచ్చు.

# వెండి కొనేముందు ఈ 5 ముఖ్యమైన విషయాలు తప్పక గుర్తుంచుకోండి



ఇటీవల వెండి ధరలు కొంతకాలం పెరిగిన తర్వాత ఇప్పుడు ఒక్కసారిగా తగ్గాయి. దీంతో మళ్లీ వెండి కొనుగోళ్లు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మీరు వెండి నగలు, పాత్రలు లేదా ఇతర వస్తువులు కొనాలని అనుకుంటే, కొన్ని విషయాలు తప్పకుండా గుర్తుంచు కోవాలి. బంగారంతో పోలిస్తే వెండి చౌకగా ఉండటంతో చాలామంది దీనిని ఎక్కువగా కొనుగోలు చేస్తారు. నగలు, పాత్రలు వంటి ఎన్నో వస్తువులు వెండితో తయారు చేస్తారు. ఇటీవల వెండి ధరలు తగ్గడంతో, ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్ మొదలవుతున్న ఈ సమయంలో కొనుగోళ్లు మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే వెండి కొనే ముందు జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టపోయే ప్రమాదం ఉంటుంది.భారతీయ ఇళ్లలో పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో బంగారం, వెండి కొనుగోళ్లు ఎక్కువగా జరుగుతాయి. ఈ సమయంలో ధరలు తగ్గడం సంతోషకరమే అయినా, కొనే సమయంలో కొన్ని చిన్న విషయాలు గుర్తుపెట్టుకుంటే మోసాల నుంచి తప్పించుకోవచ్చు.హాల్‌మార్క్ తప్పనిసరిబంగారం కొన్నప్పుడు ఎలా స్వచ్ఛత చూసుకుంటామో, అలాగే వెండి కొనేటప్పుడు కూడా జాగ్రత్త అవసరం. వెండి కొనుగోలు చేస్తున్నప్పుడు దీ×ూ హాల్‌మార్క్ ఉందో లేదో తప్పనిసరిగా చూడాలి.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళి.. ఆపై ప్రచారం



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**బోధన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సలర్ అభ్యర్థి శ్రీలక్ష్మి బుధవారం తన ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రచారానికి ముందు ఆమె వార్డులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. రాజ్యాంగ నిర్మాత ఆశయాలకు అనుగుణంగా, అణగారిన వర్గాల సంక్షేమం వార్డు అభివృద్ధి కోసం తాను నిరంతరం శ్రమిస్తానని ఆమె ఓటర్లకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బోధన్ 25వ వార్డులో తుము శరత్ రెడ్డి ముమ్మర ప్రచారం



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**బోధన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 25వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నాయకులు తుము శరత్ రెడ్డి బుధవారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో బోధన్ పట్టణ రూపురేఖలు మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బోధన్, సాలూర మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా గంగాధర్ ఏకగ్రీవ ఎన్నిక



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**బోధన్ మండల సర్పంచ్‌ల ఫోరం నూతన అధ్యక్షుడిగా అమ్దాపూర్ గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ ఎన్నికయ్యారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్‌ల ఫోరం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మండలంలోని సర్పంచ్‌లందరూ ఏకగ్రీవంగా గంగాధర్‌ను తమ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పోరెడ్డి గంగాధర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మండల సర్పంచ్‌లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, గ్రామాల అభివృద్ధి విషయంలో సమిష్టిగా ముందుకు సాగుతామని, ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన గంగాధర్‌ను పలువురు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన




**బోధన్, నిజామాబాద్ జిల్లా, 04ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు సాంకేతిక రంగంలో రాణించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల పర్యటన స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఐటీ వెకేషనల్ ఎడ్యుకేషన్ ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా సాలూర ఉన్నత పాఠశాల విద్యార్థులు నిజామాబాద్‌లోని ఐటీ టవర్‌ను బుధవారం సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఐటీ టవర్‌లోని పలు కంపెనీల ప్రతినిధులను విద్యార్థులు కలిశారు. సాఫ్ట్‌వేర్ సంస్థలు ఎలా పనిచేస్తాయి. సాంకేతిక నిపుణులుగా ఎదగాలంటే ఎలాంటి నైపుణ్యాలు ఉండాలి. అనే విషయాలను కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తులో కంప్యూటర్ టెక్నాలజీ రంగంలో స్థిరపడాలనుకునే విద్యార్థులకు ఈ సందర్శన ఎంతో మేలు చేస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం సారంగాపూర్ శివారులోని చిల్డ్రన్ పార్క్‌ను విద్యార్థులు సందర్శించారు. రోజంతా అకడమిక్, సాంకేతిక విషయాలు తెలుసుకున్న విద్యార్థులు పార్కులో కాసేపు ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు విజయలక్ష్మి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు విట్టల్ కాంబ్లే, ఐటీ వెకేషనల్ ఉపాధ్యాయులు జాదవ్ అక్షయ్ కుమార్, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ అంజని, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.